విలేకరులు కావలెను
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
19-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 169

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం

అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు

కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

2లో



# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

తరచూ వారితో సమావేశం అవుతున్నారు

విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



# కాంగ్రెస్ దూకుడు

## వరుస ఎన్నికల్లో విజయాలతో ఉత్సాహం

## త్వరలో పరిషత్ ఎన్నికలకు సన్నద్ధం

హస్తం జోరును ఆపలేని స్థితిలో ప్రతిపక్షాలు

ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలుతుండడం వల్లే

బీజేపీతో జతకడితే తమకు నష్టమని బీఆర్ఎస్ భావన

బీఆర్ఎస్ పూర్తిగా బలహీన పడాలని బీజేపీ యోచన

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ దూకుడుగా ముందుకు సాగుతోంది. మొన్న పంచాయతీలలో అత్యధిక సీట్లు సాధించింది. తాజాగా మునిసిపల్ ఎన్నికల పోరులో మెజారిటీ సీట్లను సొంతం చేసుకుంది. ఇక ఇదే ఉత్సాహంతో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు కూడా పచ్చ జెండా ఊపేస్తోంది. ఆ ఎన్నికల్లోనూ దాదాపు ఇవే ఫలితాలు రిపీటయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఇక కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం ఎలా వేయాలంటే ప్రతిపక్షాలు మరింత కష్టపడాల్సిందే.





“ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. ఈ మధ్యలో వచ్చిన ప్రతీ ఎన్నికలోనూ కాంగ్రెస్ గెలుస్తూ ఉంటే.. విపక్షాలు చతికిలపడుతున్నాయి. దానికి వారు చెప్పే కారణం.. అధికార దుర్వినియోగం. కానీ వాస్తవంగా చెప్పాలంటే తెలంగాణాలో నెలకొన్న రాజకీయమే కాంగ్రెస్ కి శ్రీరామ రక్షగా ఉందని అంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా.. ప్రతిపక్షంలో బీఆర్ఎస్, బీజేపీ ఉన్నాయి. ఈ మూడు పార్టీల నడుమే ఫైట్ ఎపుడూ సాగుతూ ఉంటుంది.

(ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో )

2లో




# తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం

3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే

బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు

2లో

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ప్రభాత సూర్య :**రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ

# నేడు ఏఐ కీలక సదస్సు

దేశాధినేతల నుంచి ఏఐ సీఈఓల దాకా పాల్గొననున్న

అతిరథ మహారథులు సదస్సును ప్రారంభించి ప్రసంగించనున్న మోదీ

తర్వాత మాక్రాన్, గుటెరస్ తదితరుల ప్రసంగాలు

దేశాధినేతలు, సీఈఓలతో ప్రధాని వరుస భేటీలు



2లో



# దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ

మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :**దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి.

ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్టాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి

ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం

2లో

# రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్

రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం

2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా

శ్రీ అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష

# బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మంచిర్యాల కోర్టు

సుమన్‌తో పాటు మరో ముగ్గురిని కూడా జైలుకు తరలింపు

క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటన

2లో

## రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్దతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం.

## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్టాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు.

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷-రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు.

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

**విశాఖపట్నం,ప్రభాత సూర్య :** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ 2047’కు శ్రీకారం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో ’బయో ఏషియా 2026’ సదస్సులో భాగంగా ’తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం’ పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో ’తెలంగాణ రైజింగ్ 2047’కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు.

# బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

మంచిర్యాల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ఘటనలకు సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో ముగ్గురికి కూడా కోర్టు రిమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై దాడి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో మంగళవారం రాత్రి ఆయనపై కేసు నమోదైంది. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చారు. వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. ఈ ఘటనలో మంత్రి ప్రయాణిస్తున్న కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడికి బాల్క సుమన్ నాయకత్వం వహించారని, పోలీసుల బారికేడ్లను స్వయంగా ఆయనే మంత్రి కాన్వాయ్‌పైకి విసిరారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై మంత్రి వివేక్ తీవ్రంగా స్పందించారు. బాల్క సుమన్ గూండాలతో తనపై హత్యాయత్నం చేయించారని ఆరోపిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, దాడికి పాల్పడ్డారని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఫిర్యాదు మేరకు బాల్క సుమన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగానే ఆయన్ను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ ఘటనతో మంచిర్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. గొడవల కారణంగా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు.

# కాంగ్రెస్ దూకుడు





(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి ఆ పార్టీపై ప్రజలలో వ్యతిరేకత ఉండడం సహజం. కానీ, ఆ వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడానికి అవతల వైపు చూస్తే విపక్షం చీలిపోయి ఉంది. వాస్తవానికి కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామంటే తామంటూ జబ్బలు చరుచుకుంటూ వస్తున్నాయి. దాంతో ఈ వ్యతిరేకత ఆ పార్టీల మధ్య ఓట్లుగా విడిపోతోంది. దీంతో అధికారంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్ పని సులువవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కలిసే సీన్ లేదు :**

బీఆర్ఎస్, బీజేపీ కలిస్తే మాత్రం కాంగ్రెస్ కి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈ రెండు పార్టీల ఐక్యతతో కాంగ్రెస్ బండికి బ్రేకులు పడతాయని చెబుతున్నారు. లెక్కలు కూడా అలాగే ఉన్నాయి. మునిసిపల్ ఎన్నికల్లో ఆయా పార్టీలకు వచ్చిన ఓటు షేర్ శాతాలను చూసినా ఇదే కనిపిస్తోంది. కానీ ఈ పార్టీలు కలవడమన్నది అసాధ్యమనే చెప్పాలి. బీఆర్ఎస్ ను ఎంత తగ్గిస్తే తాము అంత ముందుకు పోగలమన్నది బీజేపీ ఎత్తుగడగా తెలుస్తోంది. పైగా తెలంగాణాలో ఏకైన ప్రాంతీయ పార్టీగా బీఆర్ ఎస్ ఉంది. ఆ పార్టీ బలం తగ్గిస్తే జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తో నేరుగా ఢీ కొడితే తమకు ఉత్తరాది రాష్ట్రాల మాదిరిగా ఫలితాలు వస్తాయని, ఇక్కడా అధికారం దక్కుతుందని బీజేపీ యోచిస్తోంది. మరోవైపు బీఆర్ఎస్.. ముస్లిం మైనారిటీలు, ఇతర వర్గాల మీద ఆధారపడిన పార్టీ. ఆ పార్టీ ఓటు బ్యాంక్ కూడా అక్కడే ఉంది. అదే బీఆర్ఎస్ బీజేపీతో జత కడితే ఆ ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ కి షిఫ్ట్ అవుతుందని తమకు మరింతగా ఇబ్బంది అవుతుందని గులాబీ పార్టీ లెక్కలేస్తోంది.

**బీజేపీకి సహకరించిన బీఆర్ఎస్..**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు బీజేపీ బాగా సీట్లూ ఓట్లూ సంపాదించింది. అయితే ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉండడం ఇందుకు కారణం. ఆ పార్టీలో వర్గ పోరు, అనాసక్తి, ఉదాసీన వైఖరి వంటి కారణాల వల్ల బీజేపీ దూకుడు రాజకీయం చేసింది. పైగా బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ ను తగ్గించాలని చేసిన వ్యూహాలు బీజేపీ ఎదుగుదలకు ఉపయోగపడ్డాయి. కానీ, ఇపుడు మొత్తం సమీకరణాలన్నీ మారిపోయాయి. తెలంగాణాలో ఈ త్రిముఖ పోరు సాగినంత కాలం కాంగ్రెస్ కు ఎదురు ఉండదనే అంటున్నారు. ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చి బీఆర్ఎస్, బీజేపీలో ఏదో ఒక పార్టీకి పూర్తి స్థాయి మద్దతునిచ్చి ఏకమొత్తంగా ఓట్లు అన్నీ ఆ పార్టీకే వేసేంతవరకు కాంగ్రెస్ ను అడ్డుకోవడం సాధ్యంకాదని అంటున్నారు. కానీ,కాంగ్రెస్ మాత్రం ఈ పరిస్థితులను ఆస్వాదిస్తూ తమదైన రాజకీయం చేస్తూ విజయ తీరాలలో విహరిస్తోందన్నది విశ్లేషకుల మాట.

# రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని,స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా..తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో



ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

# నేడు ఏఐ కీలక సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ కీలక సదస్సు గురువారం ఢిల్లీలో జరగనుంది. రంగాలవారీగా ఏఐ ప్రభావం, దాని సమర్థ వినియోగం, ప్రతికూల ప్రభావాల కట్టడి తదితరాలపై పలువురు దేశాధినేతలు, దిగ్గజ ఏఐ కంపెనీల సారథులు, విద్యావేత్తలు, పరిశోధకులు సదస్సు వేదికగా లోతుగా మేధోమథనం జరపనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు గ్లోబల్ సౌత్‌లో జరగనుండటం ఇదే తొలిసారి. గురువారం ఉదయం ఢిల్లీలోని భారత్ మండపంలో సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. అనంతరం అందులో పాల్గొంటున్న పలువురు దేశాధినేతలు, ప్రముఖులతో విడిగా సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారు. తర్వాత సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. మోదీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కూడా సదస్సులో మాట్లాడతారు. పలు ఏఐ దిగ్గజ సంస్థల సీఈఓలు, పారిశ్రామిక ప్రముఖులు తదితరులు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. ‘సర్వజన హితాయ, సర్వజన సుఖాయ’నినాదంతో సదస్సు జరగనుంది. ప్రధానంగా ఏడు వర్కింగ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి వాటిపై కూలంకషంగా చర్చించనున్నారు. అవి ఆర్థిక ప్రగతి, సామాజిక హితానికి ఏఐ; ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ; సామాజిక సాధికారతకు చోటు; సురక్షిత, విశ్వసనీయ ఏఐ; మానవ వనరుల పెట్టుబడి; సైన్స్; పుంజుకునే సత్తా, ఇన్నొవేషన్, సామర్థ్యం. ఈ చర్చలన్నీ ‘ప్రజలు, భూమి, ప్రగతి’ప్రధానాంశాలుగా సాగుతాయి.


## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు నిప్పులు చెరిగారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని తెలిపారు.

# పెబ్బేరు మున్సిపల్ అభివృద్ధికి ముందుండి పనిచేస్తా






## రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుత

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,

## డీసీసీ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి

**పెబ్బేరు ఫిబ్రవరి 18 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొత్తకాపు శివసేనారెడ్డి ఎన్నికైన చైర్మన్. వైస్ చైర్మన్ ను ఘనంగా శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏ సమస్య ఉన్న తాను అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని వెల్లడించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదని, ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్లతో పాటే మీకు ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనరెడ్డి తెలిపారు..బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్ర ఎల్లారెడ్డిని వారు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో సన్మానించి అభినందించారు.చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యత స్వీకరణ కార్యక్రమం లో భాగంగా పట్టణంలో అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఊరేగింపును నిర్వహించారు.మొదట ఊరేగింపునకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి లను వారు గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాహలంగా బయలుదేరారు.మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తరపున బీ ఫామ్ పంపింది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరిని పెబ్బేరు పట్టణ ప్రజలు ఎంతగానో ఆదరించారనీ...దాంతో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పల్లెలను పట్టణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తుందని వారు అన్నారు.పెబ్బేరు పట్టణానికి సంబంధించిన 30 పడకల ఆసుపత్రి, రోడ్డు విస్తరణ, సంత స్థల వివాదం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, లాంటి అనేక మౌలిక వసతులపై



దృష్టి సారించి కేవలం సంవత్సరంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు .కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు యువకులు, పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ మాసంశుభాకాంక్షలు

### మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 18(ప్రభాత సూర్య ):** ఈరోజు నుండి రంజాన్ పండుగ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సంద ర్భంగా ముస్లింసోదరులు30 రోజుల పాటుఉపవాస దీక్ష చేస్తూ భక్తిశ్రద్ధ లతో నమాజ్ చేస్తూరంజాన్ మాసం ఘనంగా జరుపుకుంటారు అన్నారు సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ముస్లిం సోదరులకు ఎలాం టిఇబ్బందులు కలగకుండా మజీద్ లవద్ద త్రాగునీరుపరిశుద్ధం అన్నిర కాల మౌలికవసతులు కల్పించాలని కోరుతున్నాం

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్



**రామడుగు, ఫిబ్రవరి 18(ప్రభాత సూర్య ):** ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రామడుగు మండలం కేంద్రానికి సంబంధించిన చెక్కులను మండలంలోని రైతు వేదికలో చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్దిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అక్షరాల 12,83 వేల 500 రూపాయలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జవ్వాజి హరీష్ (తాజా మాజీ ఎంపీపీ)రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మనీష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరశురాం గౌడ్ కట్ల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజల శ్రీనివాస్ గౌడ్ చంద్రారెడ్డి తడగొండ హనుమంతు మాజీ సర్పంచ్ నరసయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ ఈశ్వర్ అరుణ్ అజయ్ బిట్టు రాంరెడ్డి పోచయ్య స్వామి మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్.....



**ఆలేరు ఫిబ్రవరి 18 ప్రభాత సూర్య:** ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని గెలిచిన తర్వాత తుంగలో తొక్కే నాయకులు ఉంటారు. కానీ ఆలేరు మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన బీజన బాలమణి భాస్కర్ మొదటి పని చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఆలేరు ఎనిమిదో వార్డు మార్కండేయ గుడి సమీపంలో కంపచెట్లు పిచ్చి మొక్కలు చెత్తాచెదారం ఉండడం వలన అక్కడ నివాసం ఉంటున్న ఇండ్లలోకి విషపురుగులు వస్తున్నాయని చైర్మన్ కు తెలపడంతో అది గమనించి గెలవగానే మొదటి పనిని తన సొంత నిధులతో జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను ముండ్ల కంపలను తొలగించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈరోజు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని, గ్రామాన్ని అభివృద్ధి దశలోకి తీసుకెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చింతకింది సిద్దులు,రేగోటి వెంకటేష్, బేతి వెంకటేష్, చింతకింది గిరి, ఎలగందుల యాదగిరి,భేతి సత్యనారాయణ, బేతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అట్టేపల్లి రామప్రభు..

### ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న ఏ.ఆర్.పి టీమ్, ఆటో యూనియన్ సభ్యులు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ బాలాజీ నగర్ నివాసి ఆటో డ్రైవర్ షేక్ ముజాహిద్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఖర్చుల నిమిత్తం స్థానిక నేత అట్టేపల్లి రామప్రభు 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు తో పాటు శేర్లింగంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్,11000 రూపాయలు అందజేసినారు.రాజశేఖర్, బాబు గౌడ్, రవి, ఫిరోజ్, హనీఫ్, వాహిద్, సత్యనారాయణ, దేవ్ రాజు, వెంకటస్వామి, ఏ ఆర్ పి, ఆటో డ్రైవర్స్ బృందం తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్ట సమయంలో ఆదుకున్న అట్టే పల్లి రామప్రభు కి ముజాహిద్ తండ్రి,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఎం.డి. వాజిద్ కు శుభాకాంక్షలు.....



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్గా గెలుపొందిన ఎం.డి. వాజిద్ ను హఫీజ్పేటలో కలిసి అభినందనలు తెలిపిన రవీందర్ సాగర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎం.డి. వాజిద్ విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం అవుతుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాము.ఆయన విజయం ప్రజా సేవకు శ్రీకారం కావాలని, ప్రతి అడుగు ప్రజల మన్ననలు పొందాలని ఆశిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

### బిజెపి ముగ్గురు, బిఆర్ఎస్ ముగ్గురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం



**చౌటుప్పల్.ఫిబ్రవరి 18. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందిన కౌన్సిలర్లకు ఈనెల 16వ తేదీన మున్సిపల్ కేంద్రంలో 13 మంది కౌన్సిలర్లచే ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. మిగిలిన ఏడుగురు కౌన్సిలర్ అభ్యర్థులలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు, బిజెపి పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్ సభ్యులచే బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 19 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయగా 13వ వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ఒక్కరు ప్రమాణ స్వీకారం చేయవలసిఉంది . మొత్తం మీద బుధవారం 19 మంది నూతన పాలకవర్గ కౌన్సిలర్లు కొలువు తీరారు. బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన వారిలో బిజెపి పార్టీకి చెందిన పోలేపల్లి లక్ష్మి, ఆలే శ్రీలత, బుడ్డ సురేష్ లు,బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఊదరి యాదయ్య,కొయ్యడ శేఖర్,గడ్డం ఇందిర లు ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి,వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిఉత్సవాలను విజయవంతం చేయండి..



బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్..

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :హైందవ స్వరాజ్య స్థాపకుడు, పరాక్రమశాలి మహావీరుడుఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం అని ,వీరత్వం, ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడిని స్మరించుకుంటూ నేడు నిర్వహించబడుతున్న ఈ జయంతి వేడుకల సందర్భంగా మియాపూర్ న్యూ కాలనీ నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు కుటుంబ సభ్యులు, స్నేహితులతో సహా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి.....

## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ ఆవిష్కరణ సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనియ మని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నాంపల్లి లోని మీడియా అకాడమీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి అండగా యూనియన్ నిలబడ టం మంచి పరిణామం అన్నారు.జిల్లాలో చనిపోయిన జర్నలిస్టుల జాబితా ఇవ్వాలని వారి కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తాం అన్నారు. అదేవిదంగా మృతి చెందిన జర్నలిస్ట్ ల భార్య లకు 5 సంవత్సరాల వరకు 3 వేల రూపాయల పెన్షన్ తో పాటు, 10 వ తరగతి లోపు చదివే పిల్లలకు ప్రతి నెల ఒక వేయి రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. విలేకరులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, అది కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు.అదేవిదంగా జర్నలిస్టులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించిన రంగారెడ్డి జిల్లా శాఖను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మీడియా అకాడమీ ద్వారా రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ కుడా ఇవ్వటం జరిగింద న్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే -ఐజేయూ మాత్రమే అని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో విద్య, వైద్య పరంగా యూనియన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు .నూతన డైరీ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా జర్నలిస్ట్ లకు శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి 8 లక్షల సహాయం అందించటం జరిగిందన్నారు. జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామ న్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర సమాచారంతో రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ 2026 ను రూపొందించటం జరిగిందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ సహకారంతో జిల్లా జర్నలిస్టు లకు రెండు రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సూచనల మేరకు జిల్లా జర్నలిస్టులకు పలు నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మిగతా నియోజకవర్గాల్లో కూడా పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ లను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, స్టాఫ్ రిపోర్టర్లు జంగయ్య, ఫణింద్ర, జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య,కార్యదర్శులు ఆంజనేయులు, సూర్యనా రాయణ,రమేష్, జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి,శేరిలిం గంపల్లి, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, దామోదర్ రెడ్డి, ఎలాక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్,సీనియర్ రిపోర్టర్లు సుభాష్, శేఖర్,తిరుపతి రెడ్డి,శంకర్, రత్నం, యాసీన్,బస్వారాజ్, ఫరీద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి తేజశ్రీ హాస్పటల్లో

# ఉచిత వైద్య శిబిరం

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో బుధవారం ప్రభుత్వ హాస్పటల్ దగ్గర ఆర్టిసి కాలనీ రోడ్ నల్గొండ యశోద హాస్పిటల్, మలక్ పేట హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్, న్యూరోసై యాత్రిక్ కౌన్సిలింగ్ సెంటర్ యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేక్ పేట యశోద వైద్య బృందం మాట్లాడారు. థైరాయిడ్, దయాబెటిక్ హార్మోన్స్, కార్డియాలజీ వైద్య మొదలగు వాటిని డాక్టర్ జయ ఆదిత్య ఘోష్ కన్సల్టెంట్ ఎండోక్రైనాలజీ యశోద హాస్పిటల్, స్థూలకాయత్వం, బిపి, ఎముకల బలహీనత, థైరాయిడ్, అధిక షుగర్, సంతానం కలగకపోవడం, మరియు ఉప్పలపాటి యోగేంద్ర ఎంపీపీ ఎస్ ఎండి సైకియాట్రి ఆధ్వర్యంలో మానసిక వైద్య నిపుణులు మద్యం సిగరెట్ మాదిగ ద్రవ్యాలకు అలవాటు సెక్స్ సమస్యలు, మొదలగు వాటిని అవసరం మేరకు ఆధునిక పద్ధతిలో కౌన్సిలింగ్ సైకోతెరపి మరియు అడ్మిషన్స్ సౌకర్యం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ డాక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా గ్రూపు -1 ఎంపిక అయినా అధికారులు

## వేములపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18:- (ప్రభాత సూర్య):** ఇటీవల జరిగిన గ్రూపు -1 లో ఎంపికై నియామకాలు పొందిన అధికారులు క్షేత్ర సందర్శనలో భాగంగా మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామపంచాయతీలో రెండు రోజులుగా అధ్యయనం చేశారు. బుధవారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నలుగురు ట్రైని డిఎస్పీలు ఆస మనీష్, బొప్పిడి లలిత లహరి, చింత రాహుల్, పాపినేని అఖిల్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ రెడ్డిబోయిన మేరి గోల్డ్ మొత్తం ఆరుగురు సందర్శించారు. గ్రామంలో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా పేదవారికి అందవలసిన వివిధ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలుసుకున్నారు. వారిని బుధవారం గ్రామసర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ ఎం.రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.బాలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం విజయవంతం




**వేములపల్లి ఫిబ్రవరి 18 ప్రభాత సూర్యన్యూస్ :** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో బుధవారం నార్కెట్పల్లి కామినేని ఆసుపత్రి మరియు స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్యుల సూచనలతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించగా, మొత్తం గ్రామం నుంచి 60 మంది ఓపీ లు నమోదు అయ్యాయి. పరిశీలన అనంతరం 10 మంది రోగులకు మెరుగైన చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించి, నార్కెట్పల్లి కామినేని ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని సూచించారు. వీరికి అవసరమైన తదుపరి చికిత్సపై పూర్తి అవగాహన కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని గ్రామస్థులు అభిప్రాయపడుతూ, ఈ అవకాశాన్ని కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

## చిరుమర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో మంచిగా చదివి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవాలు



### గజ్జి నాగభూషణం జ్ఞాపకార్థం

**ప్రభాత సూర్య (ఫిబ్రవరి 18) మాడుగుల పల్లి మండల ప్రతినిధి:** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగింది. విషయం, చిరుమర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మారోజు విజయ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గజ్జి నాగభూషణం జ్ఞాపకార్థం 7,6,5, తరగతులకు గాను మంచిగా చదివి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రతిభావంతుల కు గాను మొదటి బహుమతి1500 ద్వితీయ బహుమతిగా1300 పురస్కారం అందించడం జరిగింది.ఏడవ తరగతి మంచిగా చదివి ఉత్తీర్ణత పొందిన 2004 సం, సంవత్సరంలో చదివిన విద్యార్థులు జయంత్ హర్షిక లక్షల కు 2005సం, గణేష్ సంపత్ బిందు శివాని శివాజీ శ్వేత అఖిలేష్ అక్షితలకు గజ్జి నాగభూషణం జ్ఞాపకార్థం వారి సతీమణి గజ్జి అను సూర్య కుమారుడు గజ్జి మధుసూదన్ కుమార్తె సరళ బహుమతులు ప్రధానోత్సవం చేశారు అదేవిధం గా గ్యాంగులకు 10,000 ఆర్థిక



సహాయం కాళ్లు సరిగా పనిచేయని సంపత్ కు వీల్ చైర్ సహాయనిధిగా చేస్తా నని మాట ఇచ్చారు చిరుమర్తి గ్రామ సర్పంచ్ వెంకట చారి నాగమణి మాట్లాడుతూ చిరుమర్తి స్కూలుకు గజ్జి నాగ భూషణం కుటుంబం ఎన్నో ర కాలుగా పాఠశాలకు సహాయాలు చేస్తూ ఉన్నారని స్కూల్ పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు సామాగ్రి ఒకరించారు అదేవిధంగా ప్రార్థన చేసుకో వడానికి రేకుల షెడ్డు సరస్వతి దేవి విగ్రహం దిష్టించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ అచ్చమ్మ. విద్యార్థుల తల్లిదండ్రులువద్ది రామకృష్ణ కోరెల నాగ చారి కుమ్మరి సందీప్ లింగరాజు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లక్ష్మీదేవి గ్రామంలో గ్రూప్--1 ట్రైనీ అధికారుల పరిశీలన

**వేములపల్లి ఫిబ్రవరి 18 ప్రభాత సూర్య న్యూస్ :** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో గ్రూప్--1 ట్రైనీ ఆఫీసర్ల బృందం సమగ్ర పరిశీలన చేపట్టింది. శిక్షణలో భాగంగా మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రైనీ అధికారులు గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న వసతులు, ప్రభుత్వ కార్యాల యాల పనితీరు, గ్రామ పరిపాలన వ్యవస్థను సవివరంగా పరిశీలించారు. గ్రామంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల పరిస్థితి, అవి లబ్ధిదారులకు చేరుతున్న విధానం తదితర వివరాలను సేకరించారు.అలాగే తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య సదుపాయాలు వంటి మౌలిక వసతుల స్థితిగతులపై అవగాహన పొందారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ట్రైనీ అధికారులు పేర్కొన్నారు. పరిశీలన అనంతరం లక్ష్మీదేవి గూడెం ప్రాథమిక పాఠశాలలో ట్రైనీ అధికారులు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో భాగస్వాములై, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడిన ట్రైనీ అధికారులు, “మేము కూడా ఇదే స్థాయి నుంచే ఎదిగాం. కష్టపడి చదివితే మీరు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు” అని ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా గ్రామ ప్రజలకు స్ఫూర్తిదాయక సందేశంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రూప్--1 ట్రైనీ అధికారులు చంద్రకిరణ్, సాత్విక, అన్వేష్, అమొఘ్, శివశంకర్ వరప్రసాద్, సర్పంచ్ ఎలికట్టి భరత్, కార్యదర్శి కళ్యాణి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన దోర్నాల భరద్వాజ్ నేత



గట్టుప్పల్.ప్రభాతసూర్యఫ్రిబ్రవరి. 18.హైదరాబాద్ లోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే ని కలిసి వారి నివాసంలో కేకు కటింగ్ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పలువురు నాయకులు యువకులు జన్మదిన శుభాకాంక్షలు వారికి తెలియజేశారు.కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ మేకల ప్రమోద్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్ దోర్నాల శ్రవణ్, నామని రాజశేఖర్, పెదగని నరేందర్, పున్న శివ,చిలువేరు వేణు, మొద్దు నవీన్, మాధగని దామోదర్,కమ్మం రాంబాబు, ఎర్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు





# వైటీపీఎస్ గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి

## పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 18:-( ప్రభాత సూర్య):** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాధాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ శ్రీ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, సర్పంచ్ నేనావత్ శ్రావణి, నాగునాయక్ గిరిజన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ బండార్ నిర్వహించారు. అనంతరం వైటీపీఎస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైటీపీఎస్ ఉద్యోగులు, గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# మిర్యాల సోదరులు దాతృత్వంకు మారుపేరు..!

## ఆమనగల్ సర్పంచ్ పిల్లల సందీప్



**వేములపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాత సూర్య న్యూస్ :** పేద పిల్లలు చదువుకునే పాఠశాలను మరింత అభివృద్ధి చేయుటకు మిర్యాల సోదరులు రామ్మూర్తి,సుధాకర్,వెంకటేశ్వర్లు ముందుకు రావడం అభినందనీయమని ఆమనగల్ సర్పంచ్ పిల్లల సందీప్ పేర్కొన్నారు. మిర్యాల సోదరులు దాతృత్వంకు మారుపేరుగా నిలిచారన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆమనగల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ప్యాడులు, పెన్నులను, పాఠశాలకు మైక్ సెట్ పంపిణీ చేసేందుకు వారు ముందుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తో కలిసి సర్పంచ్ పిల్లల సందీప్ విద్యార్థులకు ప్యాడులు పాఠశాలకు మైక్ సెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడారు. మిర్యాల సోదరులు రామ్మూర్తి, సుధాకర్,వెంకటేశ్వర్లు సేవలు అద్వితీయమని ఆయన కొనియాడారు. ఆమనగల్ గ్రామంలో ఇప్పటికే వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందారన్నారు. అక్షర జ్ఞానం అందించిన బడి... ప్రయోజకుడుగా మార్చిన గ్రామం.. ప్రతి వ్యక్తి జీవితంలో స్థిరస్థాయిగా నిలిచిపోతాయని లయన్స్ క్లబ్ చైర్మన్ మిరియాల సుధాకర్ అన్నారు. సొంత గ్రామం ఆమనగల్లులో చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలలో అభివృద్ధి చేయుటకు మా సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని కోరారు. అంతకుముందు గ్రామంలో లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కళ్లజోడులను అందించారు. రోగులను పరిశీలించి అవసరమైతే కంటికి శస్త్ర చికిత్సలు సూర్యాపేట లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ లో చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ శాలెం రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగీశ్వర్, రామలింగేశ్వర దేవాలయం చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి లక్ష్మయ్య, లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు హరి, పంచాయతీ కార్యదర్శి జానీ, వార్డు సభ్యులు వల్లంపట్ల వెంకన్న, దండెం శ్రీను,నాయకులు పిల్లల కృష్ణయ్య, వల్లంపట్ల కోటయ్య, మెరుగు అరుణ్, కోల జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.



# నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన

**తుర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతసూర్య::** తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి డిఎంఎఫ్ 5 లక్షల నిధులతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ తాటికొండ నర్సింహులు యాదవ్ మాజీ సర్పంచ్ వీరంతల గోవింద చారి, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,గ్రామపంచాయతీ సెక్రటర్ రాము నాయక్,వార్డు సభ్యులు ఎయ్యాముల కనకరాజు యాదవ్ ,కొంతం సునీత, ఏసబోయిన నాగరాజు, కొంతం కళ్యాణి ,వల్లపు రేఖ, నల్ల మహేష్, మన్నే మహేష్, కొంతం అనురాధ, లింగాల కనకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

# నల్గొండ ఎస్ ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ వార్షికోత్సవం



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో బుధవారం ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ అధ్యక్షతన వార్షికోత్సవ మహోత్సవం చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వై. అశోక్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ నల్గొండ హాజరై మాట్లాడారు. ప్రథమ గురువులు తల్లిదండ్రులే, విద్యార్థుల ఆసక్తి గల రంగంలో రాణించాలని, ఆటపాటల ద్వారా డూయింగ్ బై లెర్నింగ్ అనే పద్ధతి ద్వారా సృజనాత్మకతను, వారి నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ వార్షికోత్సవ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి చదువులు ఆపాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థితిలో ఉండాలని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని, దేశ సేవలో నిమగ్నం కావాలని తెలిపారు. విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని, మంచి ఉత్తీర్ణత సాధించి ఎస్ ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాణి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, రవాణా అధికారి లావణ్య, డాక్టర్ మూర్తి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

## బిఆర్ఎస్ పార్టీకి,మాజీ ఎమ్మెల్యే ఎన్.భాస్కరరావు కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**ప్రభాత సూర్య (పిబ్రవరి18)మాడుగుల పల్లి మండల ప్రతినిధి:** జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు అన్ని పార్టీలు కూడా సామాజిక న్యాయం పాటించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే ఎన్. భాస్కర రావు ని విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా అగ్రకులాల వారిని నియమించిందని కనీసం వైస్ చైర్మన్ గా కూడా బీసీలకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. కనీసం అధికారంలో లేనప్పుడైనా బీసీ లకు ఫ్లోర్ లీడర్ గా అవకాశమిచ్చి బీసీల పక్షపాతి టిఆర్ఎస్ పార్టీ అని నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు యర్రబెల్లి దుర్గయ్య ధోనీటీ శేఖర్ మల్లికంటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# పండుగలు ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలి

## డిఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 18:-( ప్రభాత సూర్య):** శాంతిభద్రతలు, మానసిక ప్రశాంతత భంగం, సోషల్ మీడియాలో తప్పుడు, మత సామరస్యానికి భంగం కలిగించే వీడియోలు పెడితే, సోషల్ మీడియాలో సంతోషానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. బుధవారం రాత్రి స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన శాంతి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతికి భంగం కలిగించే ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎలాంటి ప్రదర్శన, ర్యాలీలు నిర్వహించిన అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అయన కోరారు. మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి భంగం కలిగించే నిషేధమని ఆయన అన్నారు. డీజే మాయ రోగానికి దూరం కావాలన్నారు. అదేవిధంగా అక్రమ బియ్యం రవాణా గంజాయి రవాణాను అడ్డుకుంటున్నామని సహకరించాలని కోరారు. సమావేశంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఎస్ఐ బి. రాంబాబు, రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# పండుగలు ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలి :డిఎస్పీ రాజశేఖర్ రాజు




**మిర్యాలగూడ , ఫిబ్రవరి 18:-( ప్రభాత సూర్య):** శాంతిభద్రతలు, మానసిక ప్రశాంతత భంగం, సోషల్ మీడియాలో తప్పుడు, మత సామరస్యానికి భంగం కలిగించే వీడియోలు పెడితే, సోషల్ మీడియాలో సంతోషానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. బుధవారం రాత్రి స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన శాంతి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతికి భంగం కలిగించే ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎలాంటి ప్రదర్శన, ర్యాలీలు నిర్వహించిన అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అయన కోరారు. మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి భంగం కలిగించే నిషేధమని ఆయన అన్నారు. డీజే మాయ రోగానికి దూరం కావాలన్నారు. అదేవిధంగా అక్రమ బియ్యం రవాణా గంజాయి రవాణాను అడ్డుకుంటున్నామని సహకరించాలని కోరారు. సమావేశంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఎస్ఐ బి. రాంబాబు, రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తా : సర్పంచ్ రమాదేవి:** మునుగోడు, ఫిబ్రవరి 18(ప్రభాత సూర్య : మునుగోడు గ్రామపంచాయతీ 5 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, వార్డు సభ్యులతో, మరియు అధికారులతో మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు..మాజీ ప్రజాప్రతినిధులు,అధికారులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శారాజీపేట గ్రామంలో స్వచ్ఛభారత్ .......

**ఆలేరు, ఫిబ్రవరి 18, ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటైర్స్ జాతీయ సేవా పథకంలో భాగంగా రెండవ రోజు బుధవారం శారాజిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. .ఈ సందర్భంగా తెలంగాణ క్రీడా ప్రాంగణం చుట్టూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ క్లీనింగ్ స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. నల్ల బోలు ముత్యాలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో హలీం విక్రయానికి శ్రీకారం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 18. ప్రభాత సూర్య:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీన చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా గణేష్ హోటల్ వద్ద హలీం విక్రయాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు మహమ్మద్ ఇస్మాయిల్,ఇమ్రాన్ లు బుధవారం తెలిపారు.ప్రజలకు రుచికరమైన మరియు నాణ్యమైన హలీంను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు వెల్లడించారు. సంప్రదాయ పద్ధతిలో తాజా మాంసం, ఉత్తమమైన మసాలా దినుసులతో హలీంను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు.బస్టాండ్ ఎదురుగా గణేష్ హోటల్ వద్ద స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ప్రజలు, ప్రయాణికులు హలీంను సరసమైన ధరలో ఆస్వాదించవచ్చని తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో హలీం అందుబాటులో ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి హలీంను రుచి చూడాలని నిర్వాహకులు మహమ్మద్ ఇస్మాయిల్,ఇమ్రాన్ ఆహ్వానించారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్.ఫిబ్రవరి 18. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా మొగుదాల పావని రమేష్ గౌడ్ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటిని రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి నూతన మున్సిపల్ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తనకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## కౌన్సిలర్ శ్రీనివాస్ కు సన్మానం

**చిట్యాల, ఫిబ్రవరి 18(ప్రభాత సూర్య ):** చిట్యాల మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలుపొందిన నిమ్మనగోటి శ్రీనివాస్ నీ తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏరుకొండల వెంకటేశం, పలువురు కుమ్మర సంఘం నాయకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలలో కుమ్మరులు మరింత ముందంజలో ఉండాల్సిన అవసరం ఉందని కుమ్మరుల అభివృద్ధి కోసం పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కుమ్మర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్. ఫిబ్రవరి 18. ప్రభాత సూర్య :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొగుదాల పావని రమేష్ గౌడ్ చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... చౌటుప్పల్ మున్సిపాలిటీ ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటకు నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. ఎల్లప్పుడు ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజాభిమానాన్ని పొందాలని ఇంద్రసేనారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలరులు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయగారు, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, మాజీ ఎంపీపీ చిక్కనరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు లందగిరి భీమయ్య, ఎస్.కె జానీ బాబు, బొబ్బిల మురళి, చెన్నగొని అంజయ్య, బొంగు శ్రీను, పాలెం సుమన్, తదితరనాయకులు పాల్గొన్నారు.

# ప్రభాత సూర్య కథనానికి అధికారుల స్పందన





**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి18:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లో ప్రభాత సూర్య దినపత్రికలో వచ్చిన ఇటుక బట్టిల మధ్య నలిగిపోతున్న బాల్యం అనే కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు.మండలంలో కొత్తగూ డెంలో ఇష్టానుసారంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టల ను తహసిల్దార్ పర్వీన్ షేక్ సందర్శిం చారు. చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఇటుక బట్టిల నిర్వాహ కులకు తహసీల్దార్ పర్వీన్ షేక్ హెచ్చరిం చారు.అనుమతులు లేకుండా ఇటుక బట్టలను నడపారాదన్నారు.ఇటుక బట్టిల నిర్వహణకు కావాల్సిన అన్నివిధాల అనుమతులు ఉంటేనే బట్టలు నడపాలని నిర్వాహకులకు తహసీల్దార్ పర్వీన్ సూచించారు.బట్టల నిర్వహణకు అక్రమంగా తీసుకువచ్చిన కలపను వాడరాదని,ఒక వేళ వాడిన వాటికి తప్పని సరిగా అనుమతులు అవసరమన్నారు.ఇవేవీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఇటుక బట్టిలను నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో పిఏడి సమస్య వచ్చిన వారికి ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం




**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం యశోద హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో ఎంబిబిఎస్ ఎంఎస్ ( జనరల్ సర్జరీ ) డి ఎన్ బి (వసక్యూలర్ సర్జరీ ) కన్సల్టెంట్ వసక్యూలర్ ఎందువాసక్యూలర్ సర్జన్ ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీ కాంత్ రాజు మాట్లాడుతూ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో అత్యాధునిక సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో ఓల్డ్ క్లాస్ స్థాయిలో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు. ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ సృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు. ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు.కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం దుమ్మపానం మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు.యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫో స్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ అరటీరియల్ డిసైజ్ (పిఏడి) సమస్య ఉంటుందన్నారు.ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది.ఫస్ట్ ది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు.రెండవది పాదాలలో భరించరాన్ని నొప్పుతో నిద్ర పట్టక మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం కుళ్ళిపోవడం దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు.వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్ సిటీ యాంజియోగ్రామ్ టెస్టు లు చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు.ఈ వ్యాధిని సీరియస్ తీసుకుని వీళ్ళంతవరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు.ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు ఇది ఎక్కువగా తంబాకు సిగరెటు మద్యపానం తీసుకునే వారికి మరియు ఉబకాయం ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు ఇది వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనిని లెగ్ ఎటాక్ అంటారని పేర్కొన్నారు. హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు.దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు కాళ్లు వేళ్ళు కాపాడుకోగలుగుతాం. ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు. ఎవరైనా హాట్ కు ఇంపార్టెంట్ ఇస్తారు గానీ కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి . బాలరాజు టీం లీడర్ కే మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మహార్దశ...!

### ప్రజా సమస్యలపై నిరంతరం కృషి --- కె ఎల్ ఆర్

**మహేశ్వరం ప్రతినిధి (ప్రభాత సూర్య) :** నిత్యం రద్దీగా ఉండే రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం రోడ్డుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహర్దశ వచ్చిందని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.రావిరాల పెద్ద చెరువు పక్కన ఉండే రోడ్డు పనులు, విస్తరణ, మరమ్మతులకు రూ,4 కోట్ల నిధులు వచ్చేలా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషి చేశామన్నారు.రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి రావిర్యాల - సర్దార్ నగర్ రోడ్డు విస్తరణకు అనుమతులు వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు కె ఎల్ ఆర్,బీఆర్ఎస్ పాలనలో ఎన్నో సార్లు మొర పెట్టుకున్నామని రావిర్యాల - సర్దార్ నగర్ ప్రజలు తెలిపారు. కనీసం స్పందించలేదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.రావిర్యాల పెద్ద చెరువు తూము, రోడ్ల విస్తరణ కార్యక్రమాలన్నీ కె ఎల్ ఆర్ సహకారంతో చేసుకుంటున్నామని తుక్కుగూడ జి ఎచ్ ఏం సి డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం జి ఎచ్ ఏం సి డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

## తాగుబోతు భర్తను హత్య చేసిన భార్య

### చున్నీతో ఉరి బిగించి హత్య

**హైదరాబాద్:** హైదరాబాద్ పాతబస్తీలో దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను భార్య దారుణంగా హత్య చేసింది . పాతబస్తీ భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు మహమ్మద్ ఇషాక్‌గా పోలీసులు గుర్తించారు. అతడు ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇషాక్ మద్యానికి బానిసవడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే గత రాత్రి కూడా ఇరువురి మధ్య వాగ్వివాదం చెలరేగినట్లు తెలుస్తోంది. దీంతో మద్యం సేవించి రోజూ గొడవపడుతున్న భర్తను నిద్రలో ఉండగానే చున్నీతో గొంతు బిగించి హత్య చేసింది భార్య నూర్జహాన్ బేగం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

# అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నేరాలపై మంత్రి అడ్లూరి..సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి18: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు మంత్రి అడ్లూరి. లక్ష్మణ కుమార్ ఇళ్ల ను పంపిణ్ణీ చేశారు. ఈ కార్యక్రమం మల్కాజ్గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక నేరాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం బాధితులకు దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు, న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తూ వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం బాసటగా నిలుస్తుందని మంత్రి శ్రీ లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ బాధితులకు తగు న్యాయం చేసేలా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు.అనుకోకుండా దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగినప్పుడు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ లతో కాకుండా సంక్షేమ శాఖ ద్వారా బాధితులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలతో పాటు ఇతర సహాయం, సబ్సిడీ పరంగా అందించేందుకు, జీవనోపాధి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. కనుండి బాధితులకు ఎలాంటి ఆలస్యం జరగకుండా టైం బౌండ్ ప్రోగ్రాం రూపొందించుకొని వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పక్కదారి పట్టకుండా బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవమానం నష్టం జరిగిన బాధితులకు పిసిఆర్ పిఓఏ ఆక్ట్ చట్టం ప్రకారం న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బాధితుల పక్షాన నిరంతరం వారికి సహాయ, సహకారాలు అందిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి దాడులు గాని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడితే, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి వాస్తవంగా నష్టపోయిన వారికి వీలైనంత త్వరగా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అడ్లూరి ఆదేశించారు. దళిత, గిరిజన వర్గాలు చదువు వల్ల గొప్పగా రాణించగలుగుతారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను నిర్మాణం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో బృహతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు. మంచి భవిష్యత్తు ఇవ్వటం మూలానే ఈ వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకుంటారని మంత్రి తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి, బ్జడెట్లో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ పిల్లలు గొప్పగా చదువుకుని రాణించగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తీకరించారు. చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి నష్టం ఇబ్బంది కలిగిన తాను ఎల్లప్పుడూ అండగా మంత్రి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా 194 మంది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 30 లక్షల విలువగల ఇళ్లను మంత్రి చేతుల మీదుగా బాధపెట్లకు అందజేయడం జరిగింది. ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల, కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్కాజ్గిరి అవినాష్ మహంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చౌదరి, ఉప్పల్ జోన్ డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీధర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఎన్జీవో బిట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

### ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

### 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం









హైదరాబాద్,ఫిబ్రవరి18 : తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.







### ఉత్సాహభరితంగా సాగిన శ్రీ రామకృష్ణ విద్యాలయం

# వార్షికోత్సవ వేడుకలు......









**ఆలేరు ఫిబ్రవరి 18 ప్రభాత సూర్య:** కృషి పట్టుదలతో ఏదైనా సాధ్యమే కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ ఆలేరు లో శ్రీరామకృష్ణ విద్యాలయం లో 42 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు తల్లిదండ్రులు అతిథులు అధ్యాపకులతో పండుగ వాతావరణంలో నీ కార్యక్రమం ఉత్సాహపరితంగా కొన సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ సుధాకర్ రెడ్డి లుపాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ప్రయోజకులవుతారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేలా మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలకు హాజరవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని పేర్కొన్నారు.చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపితే మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే కరస్పాం డెంట్ బండిరాజుల శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, నైపుణ్యమైన అధ్యాపక బృందం, సౌకర్యవంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని, పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పోటీ భావనతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి అని తెలిపారు. క్రమశిక్షణకు నిదర్శనమే శ్రీ రామకృష్ణ విద్యాలయం అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. తెలుగు, హిందీ పాటలకు నృత్యాలు, ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్ మరియు అధ్యయక బృందం పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసు

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

### బిఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత

మంచిర్యాల,ఫిబ్రవరి18: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్యే సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మంగళవారం ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. చివరకు బీఆర్ఎస్ శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు సుమన్‌ను అరెస్ట్ చేశారు.

# మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ

### క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు

### పోటీల ఏర్పాట్లపై అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్,ఫిబ్రవరి18 : మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్-2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్ధేశర చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి వసతులు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా చూసుకోవాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులను కబడ్డీ పోటీల్లో భాగస్వాములను చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు.



# రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

### శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి18 (ఆర్ఎన్ఎ): పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

### మొత్తం రూ.37, 899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

అమరావతి,ఫిబ్రవరి18 (ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉండవల్లి క్యాపు కార్యాలయంలో బుధవారం 15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. ప్రధానంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీల పెట్టుబడులపై మాట్లాడారు. మొత్తం రూ.37, 899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56,692 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన వివిధ పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాశ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కుష్బూ వారసురాలిద్దరూ రెడీ..



ఉత్తరాది నుంచి దక్షిణాదికి దిగుమతి అయిన నటి కుష్బూ హిందీలో బాల నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ సంచలన నటి ఆ తరువాత తెలుగులో వెంకటేష్‌కు జంటగా కలియుగ పాండవులు చిత్రంలో కథానాయికిగా పరిచయమయ్యారు. ఆ తరువాత వరుషం--16 చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. విశేషం ఏమిటంటే ఈమె తెలుగు, తమిళం భాషల్లో నటించిన రెండు చిత్రాలు విజయం సాధించాయి. ఆ తరువాత ఈ రెండు భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. తమిళంలో రజనీకాంత్, కమలహాసన్, విజయకాంత్, ప్రభు, కార్తీక్ వంటి నటులతో జంటగా నటించారు. కథానాయకిగా బిజీగా ఉండగానే దర్శకుడు సుందర్.సి ని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తరువాత రాజకీయ రంగప్రవేశం చేసి ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రచార కర్తగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మరో పక్క నిర్మాతగా చిత్రాలు నిర్మిస్తున్నారు. సుందర్.సి, కుష్బూ దంపతులకు అవంతిక, ఆనందిత అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇప్పుడు వారు కూడా సినీ రంగప్రవేశం చేయడం విశేషమేమీ కాదు. చిన్న కూతురు ఆనందిత దర్శకుడు మణిరత్నం వద్ద సహాయ దర్శకురాలిగా చేరారు. పొన్నియిన్ సెల్వన్ 1, 2, థగ్‌లైఫ్ చిత్రాలకు పని చేశారు. పెద్ద కూతురు అవంతిక హీరోయిన్‌గా రంగప్రవేశం చేశారు. ఈమె లండన్‌లో నటనలో శిక్షణ పొందారన్నది గమనార్హం. ఇటీవల ఒక వాణిజ్య ప్రకటనలో నటించి తల్లి కుష్బూ ప్రశంసలు అందుకున్నారు. తాజాగా ఆరంభం అనే మలయాళ చిత్రంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో సరిత మరో ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. సురేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ తాజాగా ప్రారంభమైంది. అవంతిక త్వరలో తమిళ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ అవుతారని ఆశించవచ్చు.

# కాన్సెప్ట్ బాగుంది కానీ... అందులో వాస్తవం లేదు: దర్శకుడు క్రిష్



దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తదుపరి మూవీ అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుందని, అందులో ఏడుగురు హీరోయిన్లు నటించనున్నారనే వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ ప్రచారంపై స్పందించిన క్రిష్.. ఏడుగురు హీరోయిన్లు, ట్రెక్కింగ్ అడ్వెంచర్.. ఐడియా బాగుంది, కానీ ఇది నిజం కాదని అన్నారు. సోషల్ మీడియాలో పుట్టిన మరో స్క్రిప్ట్ మాత్రమేనంటూ వదంతులకు తనదైన శైలిలో ఫుల్‌స్టాప్ పెట్టారు. తన కొత్త సినిమా వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తానని చెప్పారు. గమ్యం మూవీతో దర్శకుడిగా పరిచయమైన క్రిష్, ఆ మూవీతో తెలుగు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని అందించిన సంగతి తెలిసిందే. తరువాత వేదం, కృష్ణం వందే జగద్గురుమ్ వంటి ఆలోచనాత్మక చిత్రాలు, అలాగే కథానాయకుడు (ఎన్టీఆర్) వంటి బయోపిక్‌ను తెరకెక్కించారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన హరి హర వీరమల్లు, ఘాటి మూవీలు గత ఏడాది విడుదలయ్యాయి.








# సీతతో విడిపోయిన తర్వాత చాలా సంతోషంగా ఉన్నా: పార్తీబన్

సినీ నటి సీత, దర్శకుడు, నటుడు పార్తీబన్ 1990లో ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. దాదాపు 12 ఏళ్ల వైవాహిక జీవితం తర్వాత ఇద్దరూ విడిపోయారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు ఒక కుమారుడిని దత్తత తీసుకున్నారు. విడిపోయినప్పటి నుంచి పార్తీబన్ ఒంటరిగానే ఉంటున్నారు. సీత మాత్రం మరొక వ్యక్తిని పెళ్లాడి, ఆ తర్వాత ఆయనతో కూడా విడిపోయారు. సీతతో తన వివాహం, విడిపోవడంపై పార్తీబన్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... సీతతో విడిపోయినందుకు తాను ఎప్పుడూ బాధపడలేదని చెప్పారు. నిజం చెప్పాలంటే ఆమెతో విడాకులు తీసుకున్న తర్వాత చాలా సంతోషంగా ఉన్నానని తెలిపారు. అయితే, ఆమెతో ఉన్న 12 సంవత్సరాలు తన జీవితంలో మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయిందని చెప్పారు. ఈ రోజుల్లో పురుషులు కానీ, మహిళలు కానీ వివాహం చేసుకోవడం కంటే స్వతంత్రంగా ఉండానికే ఇష్టపడతారని... ఏ మహిళ కూడా వివాహం పేరుతో పరిమితులు ఉండే జీవితాన్ని కోరుకోదని తెలిపారు. పార్తీబన్ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.


# లొకేషన్‌లో వాగ్వివాదం

షూటింగ్ టైమ్‌లో క్రియేటివ్ డిఫరెన్స్ కామన్. డైరెక్టర్‌కీ డీవోపీకీ మధ్య ఈ విషయంలో గొడవలెక్కువగా వస్తుంటాయి. మూవీ మేకింగ్‌పై నిర్మాతకు అవగాహన ఉంటే కూడా సెట్‌లో వాదనలకు ఆస్కారం ఉంటుంది. ఈ మధ్య సెట్స్‌లో హీరోల జోక్యం కూడా ఎక్కువైందని, కొందరు హీరోలైతే డైరెక్టర్లకీ, డీవోపీలకూ షాట్ ఎలా పెట్టాలో కూడా చెబుతున్నారనీ ఇన్‌సైడ్ టాక్.. ఈ విషయంలో బాలీవుడ్ రెండాకులు ఎక్కువే చదివింది. అక్కడ హీరోయిన్లు కూడా జోక్యం చేసేసుకుంటున్నారట. వివరాల్లోకెళ్తే. యష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై లేడీ స్పై థ్రిల్లర్‌గా 'ఆల్ఫా' సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అలియాభట్ లీడ్‌రోల్ చేస్తున్నది. శివ్‌రావెల్ దర్శకుడు. ఈ సినిమా షూటింగ్‌లో అలియాభట్ జోక్యం అధికమవ్వడంతో లొకేషన్‌లో పెద్ద గొడవే జరిగిందట. లొకేషన్‌లో దర్శకుడు శివ్‌రావెల్‌కు క్రియేటివ్ అవుట్‌పుట్స్‌ని అలియా ఎక్కువగా ఇస్తుండటం అసలు గొడవకు కారణమైందని వినికిడి. యాదృశ్చికంగా బాబీడియోల్ కాంబినేషన్ సీన్స్ తీస్తున్నప్పుడు కూడా ఇది జరిగిందట. ఈ విషయంలో కొంతవరకూ బాబీడియోల్ సర్దుకుపోయినా.. వ్యవహారం శృతి మించడంతో అభ్యంతరం తెలియజేయక బాబీడియోల్‌కి తప్పిందికాదు. దాంతో ఇద్దరి మధ్య ఓ స్థాయిలో వాగ్వివాదం జరిగిందట. ఈ గొడవను చల్లార్చి, షూటింగ్‌ను సజావుగా నడిపించేందుకు దర్శక,నిర్మాతలు చాలా కష్టపడాల్సివచ్చిందట. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో ఈ విషయంపై కథనాలు వెలువడుతున్నాయి. 'అల్ఫా' సినిమా విషయంలో అలియా అధికంగా జోక్యం చేసుకోవడానికి కారణం యష్‌రాజ్ ఫిల్మ్స్ గత చిత్రాలైన వార్ 2, మర్దానీ 3 చిత్రాల ఫలితాలేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# వారణాసి ఏ జానర్ మూవీ?... రాజమౌళి సమాధానం ఇదే!

దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'వారణాసి'పై ఆసక్తి రోజు రోజుకీ పెరుగుతోంది. హీరోగా మహేశ్ బాబు నటిస్తుండగా, ఈ చిత్రం ఏ జానర్‌కు చెందిందన్న దానిపై వివిధ ఊహాగానాలు వినిపించాయి. టైటిల్ గ్లింప్స్ విడుదలైన తర్వాత కథపై మరింత ఆసక్తి పెరిగింది. ఇక ఆటోమేటిక్ వీల్‌చైర్‌లో విలన్ పాత్రలో కనిపించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ ఆధారంగా ఇది సైన్స్ ఫిక్షన్ సినిమా అంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారానికి స్వయంగా రాజమౌళి క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'వారణాసి'కి సైన్స్ ఫిక్షన్ ఫీల్ ఉన్నా, ఇది ఆ జానర్ సినిమా కాదని స్పష్టం చేశారు. ఇది ఫాంటసీ --మైథలాజికల్ మూవీ అని వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ విజయంతో ఎలాంటి ఒత్తిడి లేదని రాజమౌళి తెలిపారు. కొత్త సినిమా ప్రారంభించినప్పుడు గత చిత్రాల ఫలితాలను దృష్టిలో పెట్టుకోనన్నారు. రుద్ర పాత్రలో వృషభంపై మహేశ్ ఎంట్రీ 'వారణాసి'లో గ్రేటెస్ట్ సినిమాటిక్ మూమెంట్ అవుతుందన్నారు. దర్శకుడిగా ప్రేక్షకులకు ఎప్పుడూ కొత్త అనుభూతి ఇవ్వాలనుకుంటానని తెలిపారు. అది కేవలం విజువల్స్ పరంగానే కాదు, భావోద్వేగాల పరంగానూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మూవీ రన్‌టైమ్ మూడు గంటల కంటే తక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నానన్నారు. పూర్తి సినిమాను ఐమ్యాక్స్ వెర్షన్‌లో తెరకెక్కించాలని భావించినప్పటికీ, కొన్ని పరిమితుల కారణంగా కొన్ని సన్నివేశాలనే ఆ ఫార్మాట్‌లో రూపొందిస్తున్నామని తెలిపారు. రామాయణం ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, దానికి సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు సవాలుగా ఉన్నాయని చెప్పారు. ఈ భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' 2027 ఏప్రిల్ 7 న ప్రేక్షకుల ముందుకు రానుంది.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.